ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
శనివారం 31 మే 2025 కరీంనగర్


# గల్ఫ్ కార్మికులకు అండగా రేవంత్ సర్కార్

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**ఖతార్‌లోని లేబర్ క్యాంపులను సందర్శించిన ప్రభుత్వ విప్**



**ప్రజానావ, వేములవాడ:** గల్ఫ్ కార్మికులకు రేవంత్ రెడ్డి సర్కార్ అండగా ఉంటుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ గల్ఫ్ సమితి ఖతార్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు శుక్రవారం ఆయన ఖతార్ వెళ్లగా, ప్రవాస భారతీయులు ఆదికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఖతర్‌లోని లేబర్ క్యాంపులను సందర్శిస్తూ లేబర్ల బాధలు, కష్టాలు తెలుసుకొని వారికి ఆత్మ స్థైర్యాన్ని, మనో నిబ్బరాన్ని నింపారు. ఈ సందర్భంగా ప్రజా ప్రభుత్వంలో గల్ఫ్ కార్మికుల కోసం ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన అనేక సంక్షేమ పథకాలను చెప్పారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం గల్ఫ్‌లో మరణించిన కార్మిక కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా, ప్రవాసీ ప్రజావాణి, గల్ఫ్ కార్మికుల పిల్లలకు గురుకులాల్లో ప్రాధాన్యత, గల్ఫ్ సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన గల్ఫ్ అడ్వైజరీ కమిటీ గురించి వారికి వివరించారు. అనంతరం వారిచ్చిన సూచనలు విని ఇంకా చేయాల్సిన విషయాలను రేవంత్ రెడ్డి తో మాట్లాడి గల్ఫ్ వర్కర్స్ వెల్ఫేర్ కమిటీ ఇప్పుడు పెట్టబోయే సమావేశంలో చర్చించి దాన్ని ప్రభుత్వ హయంలో అమలు చేసే విధంగా చూస్తానన్నారు. అలాగే గల్ఫ్ లో పనిచేసే ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తానని తెలిపారు. ఆయన వెంట టీపీసీసీ గల్ఫ్ కన్వీనర్, గల్ఫ్ వర్కర్స్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ సింగిరెడ్డి నరేశ్ రెడ్డి, గుగ్గిళ్ల రవి గౌడ్, టీపీసీసీ ఖతర్ కన్వీనర్ నిజామోద్దీన్ ఖాజా, తెలంగాణ గల్ఫ్ సమితి ఖతార్ ఫౌండర్ మెంబర్లు శంకర్ గౌడ్, ఎల్లన్న తల్లపెల్లి, వెంకటేశ్, ఎల్లన్న మండపెల్లి, గడ్డి రాజు, చింతకుంట మహేందర్ సౌదీ నుంచి తేలు నరేశ్, భూమేశ్, నాగేశ్, శేఖర్ పాల్గొన్నారు

## అమీర్‌పేటలో అగ్నిప్రమాదం



**ప్రజానావ, హైదరాబాద్:** అమీర్‌పేట సారథీ స్టూడియో సమీపంలోని దివ్యశక్తి అపార్టుమెంట్‌లోని రెండో అంతస్తులో అగ్ని ప్రమాదం జరిగింది. అగ్ని టెక్నో స్క్రిప్ట్ క్రియేషన్స్ డబ్బింగ్ స్టూడియోలో ఈ ప్రమాదం జరగ్గా.. అందులో పని చేస్తున్న రాజేష్ చౌదరి(25) ని హైడ్రా డీఆర్ ఎఫ్ బృందాలు సురక్షితంగా కాపాడాయి. ఏసీ యూనిట్ కంప్రెషర్ పేలడంతోనే ప్రమాదం సంభవించినట్లు తెలుస్తోంది. ప్రమాద విషయం తెలియగానే హైడ్రా కంట్రోల్ రూంకు ఫోను వచ్చింది. స్థానిక స్టేషన్ ఫైర్ ఆఫీసర్ మోహన్‌రావును అప్రమత్తమై తన వద్ద ఉన్న రెండు బృందాలతో కలిసి వెళ్లి మంటలు వ్యాప్తి చెందకుండా నిలువరించారు. ఈలోగా జూబ్లీహిల్స్, అన్నపూర్ణ స్టూడియోస్ వద్ద ఉన్న ఫైర్ ఇంజిన్లు అక్కడకు చేరుకున్నాయి. ఈ అగ్నిప్రమాదంలో డబ్బింగ్ స్టూడియో సగానికి పైగా కాలిపోయి పొగలు కమ్మాయి. మంటలు పై అంతస్తులకు చేరకుండా పూర్తిగా ఆపేశారు. ఇదంతా గంటలో పూర్తి చేశారు. డబ్బింగ్ థియేటర్‌లో ఓనర్ కిషోర్‌తో పాటు అందులో పనిచేస్తున్న రాజేష్ చౌదరి ఉన్నారు. కిషోర్ అప్పటికే బయటకు రాగా.. స్టూడియోలో చిక్కుకున్న రాజేష్‌ను డీఆర్ఎఫ్ సభ్యుడు శ్రీకాంత్ చాకచక్యంగా కాపాడారు.






## ఒకే దేశం ఒకే ఎన్నికతో ప్రజలకు మేలు

**ప్రజానావ, కోనరావుపేట:** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ ఆధ్వర్యంలో ఒకే దేశం.. ఒకే ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒకే దేశం.. ఒకే ఎన్నిక నిర్వహించడంతో దేశానికి, రాష్ట్రాలకు ఎన్నో లాభాలు చేకూరుతాయన్నారు. అలాగే వివిధ రాష్ట్రాల్లో ఎలక్షన్లు వివిధ సందర్భాల్లో రావడం వల్ల ప్రజల నష్టపోతున్నారని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు ప్రజలకు చేయాల్సిన పనులను పక్కనపెట్టి ఎన్నికల కోసమే పక్క రాష్ట్రాలకు తిరగడంతో సమయం గడిచిపోతుందని ఒకే దేశం.. ఒకే ఎన్నికతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బైరగోని సురేశ్, మాజీ జడ్పీటీసీ పల్లం అన్నపూర్ణ, ఆసరి దేవరాజు, సురభి సురేశ్ రావు, బూత్ అధ్యక్షులు మల్లేశం, విజయ్, తిరుపతి, నందగిరి నారాయణ, బడి నరసయ్య, ముష్ణం శ్రీనివాస్, దుర్గం తిరుపతి, పాలకుర్తి శ్రీనివాస్, తీగల జయశ్రీ, మాజీ వైస్ ఎంపీపీ తీగల రవీందర్ గౌడ్, తాజా జిన్నా అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం



**ప్రజానావ, వేములవాడ:** వరితో పాటుగా 14 రకాల వాణిజ్య పంటలకు మద్దతు ధర పెంచడంపై రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం నంది కమాన్ చౌరస్తా వద్ద మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతపల్లి వెంకటేశ్వరరావు, ఏరెడ్డి రాజిరెడ్డి, గొనె భాస్కర్, చంద్రగిరి ప్రశాంత్, నర్సింగోజు శంకర్, ఎరుగోక్కుల రమేశ్, కొమ్మన్నబోయిన సంతోష్ యాదవ్, చల్ల నర్సయ్య, జింక శ్రీనివాస్, బీరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చొక్కాల మధు, కొలనూరి సంజీవ్ రెడ్డి, నాంపల్లి అరవింద్, బూర శేఖర్, రెడ్డవెని రాజు, నాగుల సురేశ్, ఎర్రం లక్ష్మీ నర్సు, ముడికే రాములు, పోచంపల్లి భాను, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 2న జెండా వందనం చేయనున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ**

**ప్రజానావ, సిరిసిల్ల:** జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి శుక్రవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. 2వ తేదీన సోమవారం ప్రభుత్వ విప్ సిరిసిల్లలో జాతీయ జెండా ఆవిష్కరించి, పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించనున్నారు.



# మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం



**ప్రజానావ, కోనరావుపేట:** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. రైతులు పండించిన 14 రకాల పంటలకు ధరలు పెంచడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ బూత్ అధ్యక్షులు మల్లేశం, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా ఉచిత వైద్య శిబిరం



**ప్రజానావ, కోనరావుపేట:** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని నిమ్మపల్లి గ్రామంలో కరీంనగర్ లోని సన్‌రైజ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలకు డా.సాయి కిరణ్, ఆధ్వర్యంలో బీపీ, షుగర్ మొదలగు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్యాంపు మేనేజర్ కొత్తూరు రాజేందర్, కోఆర్డినేటర్ క్యాతం సతీష్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ బంతిలాల్, ఆర్ఎంపీలు కిషన్, శ్రీనివాస్, హాస్పిటల్ బృందం పాల్గొన్నారు.

## పర్నిచర్ గోదాంలో అగ్నిప్రమాదం




**ప్రజానావ, పటాన్‌చెరు:** పటాన్‌చెరు పారిశ్రామిక వాడలోని పాటి గ్రామంలో అను ఫర్నిచర్ గోదాంలో శుక్రవారం అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ సమాచారాన్ని హైడ్రా కంట్రోల్ రూం నుంచి సమాచారం అందుకున్న స్టేషన్ ఫైర్ ఆఫీసర్ సతీష్‌రావు హుటాహుటిన మూడు హైడ్రా బృందాలతో అక్కడకు చేరుకుని మంటల వ్యాప్తిని నిలువరించారు. ఫర్నిచర్ తయారీ కేంద్రంలో ఐరన్ ఫ్రేమ్‌కు వెల్డింగ్ చేస్తుండగా.. నిప్పురవ్వలు ఫోమ్ మెటీరియల్‌పై పడి అంటుకున్నాయి. పక్కనే ఉన్న గోదాముకు కూడా వ్యాపించడంతో ఫర్నిచర్ మొత్తం మంటల్లో ఆహుతయ్యింది. భారీ ఎత్తున ఎగసి పడిన మంటలను అదుపు చేయడానికి అగ్నిమాపక సిబ్బందితో పాటు హైడ్రా డీఆర్ ఎఫ్ బృందాలు గంటల తరబడి శ్రమించారు. జీ ప్లస్ 3గా ఉన్న ఈ గోదాం భవనం చుట్టూ ప్రహరీ ఉండడంతో ఇతర భవనాలకు అంటుకునే ప్రమాదం తప్పింది. కూకట్‌పల్లి, మాధాపూర్ నుంచి ఫైర్ ఇంజిన్లు వచ్చి మంటలను ఆర్పడంలో తోడ్పడ్డాయి. మాధాపూర్ బ్రాండో స్కై లిఫ్ట్ ద్వారా మంటలను సిబ్బంది అదుపులోకి తెచ్చినట్లు రీజనల్ ఫైర్ ఆఫీసర్ జయప్రకాశ్, ఎస్ఎఫ్ఓ సతీష్‌రావు చెప్పారు.



అహల్యా బాయి హెూల్కర్ 300వ జయంత్యుత్సవం సందర్భంగా శుక్రవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎర్రగడ్డ డివిజన్ ప్రాంతంలో బీజేపీ నాయకురాలు డా.గాయత్రి నేతృత్వంలో రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు, మాజీ ఎమెల్యే చింతల రామచంద్రారెడ్డి జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు లంకాల దీపక్ రెడ్డి, ఇతర నేతలు తదితరులు పాల్గొన్నారు.

\- ప్రజానావ, ఖైరతాబాద్

## సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



**ప్రజానావ, ఖైరతాబాద్:** ఖైరతాబాద్ నియోజకవర్గంలోని జూబ్లీహిల్స్ డివిజన్ ఫిల్మ్ నగర్ పరిధి గ్యాన్ జైల్ సింగ్ నగర్‌లో రూ. 19.50 లక్షల నిధులతో నిర్మించబోయే నూతన సీసీ రోడ్డుకు శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ బస్తీ ప్రజలకు అసౌకర్యం కలగకుండా పనులు జరగాలని సూచించారు. రోడ్డు నాణ్యత లోపించకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు త్వరితగతిన పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, బస్తీ ప్రజలు, ఇతర స్థానిక నాయకులు పాల్గొన్నారు.

